GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 01-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## ఆమనగల్లు గ్రామంలో రెచ్చిపోతున్న అక్రమ ఇసుక,మట్టి మాఫియా

- అనేక సార్లు పేపర్లలో కథనాలు వచ్చినప్పటికీ చర్యలు శూన్యం
- అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ, మైనింగ్ అధికారులు
- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ రవాణా బీభత్సం
- హెచ్చరిక బోర్డులు ఉన్నప్పటికీ భయపడని మాఫియా
- పొలాలకు వెళ్లే దారులు శిథిలం

2లో

## ఆదమరిస్తే ...ఇక అంతే సంగతి....!

- మహేశ్వరం ప్రధాన రహదారిలో పొంచి ఉన్న ప్రమాదం
- ప్రమాద కరణంగా ఉన్న కల్వర్ట్ పట్టించుకోని అధికారులు.
- ప్రమాదపుటంచుల్లో ప్రయాణం,భయ బ్రాంతులకు గురవుతున్న వాహన దారులు
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే..... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.






హైదరాబాద్: స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటంతో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. మెజారిటీ స్థానాల్లో గెలిచి సత్తా చాటాలనే లక్ష్యంతో కసరత్తు ముమ్మరం చేశాయి. జిల్లా, మండల పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆధిపత్యం సాధించేందుకు అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌తోపాటు సర్వ శక్తులూ కూడదీసుకుంటున్నాయి. ఇతర పార్టీలు సైతం ఎన్నికలపై దృష్టి నిలిపాయి.

**70-%80 శాతం సీట్లు గెలిచేలా..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో కనీసం 70 నుంచి 80 శాతం స్థానాలు సాధించి మిగతా పార్టీలపై ఆధిపత్యం సాధించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రభుత్వ పాలన తీరుపై ప్రజల్లో సానుకూల స్పందన ఉందని, కచ్చితంగా మంచి ఫలితాలు సాధిస్తామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల పర్యవేక్షణలో పార్టీ ఎమ్మెల్యేలకు గెలుపు బాధ్యతలను అప్పగించనున్నారు. ఈ ఎన్నికల కోసం జిల్లాకు ఒక పరిశీలకుడిని నియమించనున్నారు. ఎన్నికల పర్యవేక్షణ, ప్రచార బాధ్యతలను సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు తీసుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు, పార్టీ బలపరిచేవారిని గెలిపించే పూర్తి బాధ్యతను పార్టీ ఎమ్మెల్యేలపైనే మోపేందుకు అధిష్టానం సిద్ధమైంది.

## అబ్దుల్లాపూర్‌మెట్‌లో రూ. 6 కోట్ల విలువ చేసే గంజాయి స్వాధీనం

హైదరాబాద్ : నగర శివార్లలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. అబ్దుల్లాపూర్‌మెట్‌లో వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 11 క్వింటాళ్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ. 6 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయిని తరలిస్తున్న డీసీఎంను సీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం.



# సెల్‌ఫోన్ దొంగిలించడం తప్పన్న స్నేహితుడి హత్య

పోలీసుల అదుపులో నిందితులు



మణికొండ, సెప్టెంబర్ 30: యువత నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తారనుకుంటే దోపిడీలు, దొంగతనాలే లక్ష్యంగా సాగుతుండడంపై సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో అనేక దొంగతనాలు, దారి దోపిడీ ఘటనలు మరవకముందే మరో దారుణమైన సంఘటన మంగళవారం తెల్లవారు జామున వెలుగుచూసింది. వివరాలల్లోకి వెళ్తే.. నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట-నార్సింగి సమీపంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివాసముంటున్న యాదగిరి, అఫ్రోజ్, నవాజ్ ముగ్గురు స్నేహితులు. వీరంతా వేర్వురు ప్రాంతాల నుంచి ఇక్కడ కేటాయించిన ఇళ్లలో నివాసముంటున్నారు. కాగా నార్సింగికి చెందిన ఓ వ్యక్తిని బెదిరించి విలువైన సెల్‌ఫోన్‌ను సోమవారం దొంగిలించారు. అక్కడి నుంచి నేరుగా కోకాపేటలోని డబుల్‌బెడ్‌రూమ్‌ల వద్దకు వచ్చారు. దొంగిలించిన ఫోన్‌ను విక్రయించి డబ్బులు పంచుకోవాలని చర్చించుకున్నారు. అయితే సెల్ ఫోన్ దొంగిలించడం మంచికాదని%ౌ% ఆ ఫోన్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకుంటారని.. ఎక్కడైతే దొంగిలించామో అక్కడే ఇచ్చేసి వద్దామని యాదగిరి చెప్పగా అఫ్రోజ్, నవాజ్‌లు వ్యతిరేకించారు. ఎవ్వరూ కొనుగోలు చేయరని, బయట తెలిస్తే ఇబ్బందులు ఎదుర్కొంటామని చెప్పినా వారు వినలేదు. ఆ తర్వాత ముగ్గురూ కలిసి పక్కనే ఉన్న నిర్మాణుష్య ప్రాంతంలోకి వెళ్లి పీకలదాక మద్యం సేవించారు. అనంతరం వెంట తెచ్చుకున్న కత్తులతో అఫ్రోజ్, నవాజ్‌లు విచక్షణారహితంగా యాదగిరిని పొడిచి దారుణంగా చంపేశారు. ఎవ్వరికీ తెలియకుండా ఇంటికి చేరుకున్న యువకుల కదలికలపై కుటుంబసభ్యులకు అనుమానం వచ్చింది. వారిని పట్టుకుని ప్రశ్నిస్తే యాదగిరి అక్కడ చనిపోయి పడి ఉన్నాడంటూ బుకాయించారు. విషయం తెలుసుకున్న స్థానికులు అక్కడకు వెళ్లి చూడగా విఘతజీవిగా యాదగిరి పడి ఉన్నాడు. ఇదంతా ఎలా జరిగిందని ఎంత అడిగినా అఫ్రోజ్, నవాజ్‌లు చెప్పలేరు. దీంతో వందకు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నార్సింగి పోలీసులు అక్కడకు వచ్చి యాదగిరి మృతదేహాన్ని గుర్తించారు. దీంతో ఆ ఇద్దరు యువకులను నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా తామే సెల్ విషయంలో గొడవపడి హత్యచేసినట్లు ఒప్పుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.

# ఒడిశా టూ రాజస్థాన్ వయా హైదరాబాద్‌గా గంజాయి రవాణా



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఒడిశా నుంచి రాజస్థాన్‌కు హైదరాబాద్ మీదుగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రూ. 6.25 కోట్ల విలువైన గంజాయిని రాచకొండ ఎస్‌ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్, జోధాపూర్ ప్రాంతానికి చెందిన విక్రమ్ విష్ణోయ్ అలియాస్ వికాస్ వృత్తిరీత్యా డ్రైవర్. రాజస్థాన్‌లోని జోధాపూర్ ప్రాంతంలో గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠాలో ఏజెంట్‌గా పనిచేసే దేవిలాల్ ద్వారా డీసీఎం యజమాని అయిన రామ్‌లాల్, రాజస్థాన్‌లోని ఆయా ప్రాంతాలలోని స్మగ్లరకు గంజాయి సైప్లె చేసే అయాభ్‌ఖాన్‌లతో పరిచయం ఏర్పడింది. ఒడిశా మల్కాన్‌గిరి నుంచి రాజస్థాన్‌కు గంజాయి రవాణా చేస్తే ఒకో ట్రిప్పుకు రూ. 5 లక్షలు ఇస్తామంటూ విక్రమ్ విష్ణోయ్‌కి ముఠా సభ్యులు హామీ ఇచ్చారు. ఈ మేరకు టాటా అల్ట్రా ట్రక్ వాహనాన్ని విక్రమ్‌కు ఇచ్చి, అందులో రాజస్థాన్ నుంచి మహారాష్ట్ర నాందేడ్ వరకు ఐరన్ లోడ్‌ను వేసి పంపించారు. నాందేడ్‌లో లోడ్ ఖాళీ చేసిన విక్రమ్ హైదరాబాద్ నుంచి ఖమ్మంకు వెళ్లాడు. అక్కడ తన వాహనంలో సిమెంట్ సంచులు నింపుకున్నాడు, తన వాహనంలోని ట్రాలీ భాగంలో వెనుక వైపు సిమెంట్ సంచులు వేసి ముందుభాగాన్ని ఖాళీగా ఉంచాడు. ఆ తరువాత ఒడిశాలోని మల్కానిగిరి ప్రాంతానికి వెళ్లి ఒక గుర్తుతెలియని వ్యక్తి నుంచి 1210 కిలోల గంజాయి ప్యాకెట్లను తన వాహనంలో లోడ్ చేయించాడు. ఎవరికి అనుమానం రాకుండా వెనుక సిమెంట్ సంచులుండగా ముందు గంజాయి ప్యాకెట్లను నింపుకొని తిరిగి రాజస్థాన్‌కు బయలుదేరాడు. హైదరాబాద్ మీదుగా రాజస్థాన్ వెళు ్తండడంతో విశ్వసనీయ సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్‌ఓటీ జోన్ బృందం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులతో కలిసి కొత్తగూడెం క్రాస్‌రోడ్డు వద్ద విక్రమ్ విష్ణోయ్ డ్రైవ్ చేస్తూ వస్తున్న వాహనాన్ని ఆపారు. అందులో తనిఖీలు నిర్వహించగా భారీ ఎత్తున గంజాయి బయటపడింది. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద లభించిన రూ. 6.25 కోట్ల విలువైన గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సంబంధించిన కీలక ముఠా సభ్యుల కోసం గాలింపు చేపట్టారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటీ ఎల్బీనగర్ అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్, ఏసీపీ పి.సత్తయ్య, మహేశ్వరం ఇన్‌స్పెక్టర్ ఎస్‌ఓటీ సీపీ రవికుమార్ బృందం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ ఆచార్య!

హైదరాబాద్: గత దశాబ్ద కాలంగా విద్యార్థుల పంథా మారుతోంది. విద్యాబుద్ధులు నేర్పే గురువు స్థానాన్ని ఆన్‌లైన్ యాప్‌లతో భర్తీ చేసుకుంటున్నారు. కాలేజీ స్థాయిలో పాఠాలు వినడమూ కష్టమవుతోంది. ముఖ్యంగా కోవిడ్ తర్వాత పిల్లలు ఆన్‌లైన్ పాఠాలకు అలవాటు పడ్డారు. అకడమిక్ పాఠమైనా, మరో ఇతర అంశమైనా సెర్చ్ ఇంజిన్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే యాప్‌లు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. విస్తృతమైన సమాచారం (కంటెంట్)తో ఇవి విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. విద్యార్థులు ఐఐటీ ముంబై, మద్రాస్ సంస్థలు ఇటీవల జరిపిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. కాలేజీలో మాస్టార్ పేరు తెలియని వాళ్లు కూడా, ఆన్‌లైన్ యాప్‌ల పేర్లు ఇట్టే చెప్పేస్తున్నారనేది పరిశోధన సారాంశం. పాఠశాల విద్యలో నూటికి 68 మంది, ఉన్నత విద్యలో 83 మంది ఆన్‌లైన్ ద్వారా నేర్చుకోవడానికే మొగ్గుచూపుతున్నారు. మ్యాథ్స్‌లో మూ ల్యాంకనలకు, ఫిజిక్స్‌లో మ్యాగ్నటిక్ డైమెన్షన్స్, కెమిస్ట్రీలో కెమికల్ రియాక్షన్స్, బోటనీలో బయలాజికల్ క్లాసిఫికేషన్‌కు ఆన్‌లైన్ శోధనే బెస్ట్ అంటున్నారు. అధ్యాపకుడు చెప్పే దానికన్నా మెరుగైన సబ్జెక్ట్ నాలెడ్జ్ అందుతోందని చెబుతున్నారు.

మెదడులో ముఖ్య భాగం న్యూరాన్ వ్యవస్థ. జ్ఞాపక శక్తికి ఇది కీలకం. ఈ వ్యవస్థ ఇప్పుడు ఆన్‌లైన్ చదువుకు అలవాటు పడుతోందని పరిశోధనల్లో తేలింది. ఆన్‌లైన్‌లో చదవడం వల్ల హిప్పో కాంపస్ (జ్ఞా పకశక్తిని నిల్వ చేయడం)కు సంబంధించి మెరుగైన ఫలితాలు ఇస్తోందని కెనడా యూనివర్సిటీ శాస్త్రవేత్త జాన్ విలియం ఇటీవల వెల్లడించారు. స్కూల్ లేదా కాలేజీలో చదివిన విషయం మెదడులో తాత్కాలిక జ్ఞాపక శక్తిగా ఉంటోందని, ఆన్‌లైన్ ద్వారా చదివేటప్పుడు మెదడులోని న్యూరాన్ వ్యవస్థ తేలికగా దీన్ని దీర్ఘకాలిక జ్ఞాపక శక్తిగా మారుస్తోందని ఆయన పరిశోధనలో తేలింది. క్లాస్ రూంలో పాఠం వినేప్పుడు సిగ్నల్ వ్యవస్థ అయిన మెదడు రసాయన చర్య కారణంగా కొంత ఒత్తిడి గురవుతోందని, అయితే ఆన్‌లైన్‌లో ఏకాగ్రత వల్ల సున్నితంగా మెదడు పొరల్లోకి విషయం చేరుతోందని గత ఏడాది ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిశోధనల్లో తేలింది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు క్లాస్ రూం బోధన కన్నా, ఆన్‌లైన్ చదువు తేలికగా ఉందని భావిస్తున్నారు. అయితే, సబ్జెక్టుకు సంబంధించి వచ్చే సందేహాలు ఆన్‌లైన్‌లో నివృత్తి చేసుకునే క్రమంలో కొంత గందరగోళానికి గురవుతున్నారు. చాట్ జీపీటీ, ఇతర బ్రౌజర్లు విభిన్న సమాచారాన్ని అందిస్తుండటమే ఇందుకు కారణం.

# ఆమనగల్లు గ్రామంలో రెచ్చిపోతున్న అక్రమ ఇసుక,మట్టి మాఫియా

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ ఇసుక, మట్టి రవాణా చేస్తూ పొలాలకు వెళ్లే దారులు చిత్తడి చేస్తున్నారు అక్రమదారులు, అయినా అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు మండల రెవెన్యూ, మైనింగ్ అధికారులు అనేకసార్లు పేపర్లలో కథనాలు వచ్చినప్పటికీ కూడా అక్రమార్కులపై ఎలాంటి చర్యలకు పాల్పడని అధికారులు.... ఇక పూర్తి వివరాల్లోకి వెళితే... నల్గొండ జిల్లా, వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో అక్రమ ఇసుక మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ రవాణా చేస్తూ పొలానికి వెళ్లే దారులు చిత్తడి చేస్తున్నారని ఆ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. రోజుకి 5 నుంచి 10 ట్రాక్టర్లు రేయి పగలు అనే తేడా లేకుండా పిచ్చలవిడిగా నడుపుతూ పొలాలకు వెళ్లే దారులు మట్టి కొండలుగా మారి రైతులు నరకయాతన అనుభవిస్తున్నామన్నారు..దారి వెంట పొలానికి వేసుకున్న నీటి పైపులు ఇసుక ట్రాక్టర్ల రాకపోకలతో ధ్వంసం అయ్యి తీవ్రంగా నష్టపోతున్న నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ మాఫియాకు అధికారుల అండదండలు ఉండడం వల్లనే వారు ఇష్టం వచ్చినట్లుగా దండ కొనసాగిస్తున్నారని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు."మా ప్రాణాలకు విలువ లేదా..?



మాఫియాగాలకే ప్రభుత్వం భరోసా.?" అంటూ ఆమనగల్లు రైతులు మండిపడుతున్నారు. మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మేము అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇసుక,మట్టి బకాసురులపై చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు...

# అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

**ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వాసవి మాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. మంగళవారం శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హెూమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు,మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆదమరిస్తే ...ఇక అంతే సంగతి....!



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం గేటు నుంచి మహేశ్వరం వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సిందే.. విశాలమైన రోడ్లు ఉన్న రోడ్ల మరమత్తులలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహన దారుల ఆరోపణ. మహేశ్వరం గేటు నుండి మహేశ్వరం వెళ్ళే ప్రధాన రహదారిలో మదర్సా సమీపంలో ప్రమాద కారణంగా ఉన్న కల్వర్ట్, కల్వర్ట్ దగ్గర వర్షపు నీరు,దానికి తోడు మాంఖల్ పారిశ్రామిక వాడ నుండి వెలువడే వృదా నీరు



రావడంతో రోడ్డు కోయలు కోరడంతో ప్రమాదకరంగా మారింది.రాత్రి సమయంలో వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవలసిందే నని, పండగ వేళ గ్రామాలకు వెళ్లే వారు జాగ్రతలు తీసుకోవాలి.ప్రమాదాన్ని అరికట్టడానికి కల్వర్టుని మరమత్తులు చేయించాలని,లేదా కల్వర్ట్ సమీపంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహన దారులు కోరుతున్నారు.



# ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ.1,00,000/- (ఒక లక్ష) విరాళం అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అమనగల్లు క్రైమ్ మిర్రర్ :** ఆమనగల్ మండలం మేడిగడ్డ తండా ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు TASK-C.O.O సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో తండావాసులు మరియు మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ తదితరుల కోరిక మేరకుముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన హామీకై దేవాలయ కమిటి సభ్యులకు రూ.1,00,000/-(ఒక లక్ష)చెక్ రూపకంగా(గ్రిల్స్ నిర్మాణానికి)అందించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోర ుకుంటున్నానని, దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా తండవాసులు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు అడిగిన వెంటనే దేవాలయ అభివృద్ధికి రూ.ఒక లక్ష విరాళం(గ్రిల్స్ నిర్మాణానికి)అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని,అమ్మవారి ఆశీస్సులతో వారు మరింత గొప్ప స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్సింగ్ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్,గుడి పూజారి వినోద్ కుమార్,రాంజ్య, మల్లేష్ తావు మల్యా, మణిపాల్ కిషన్ నాయక్ శ్రీను నాయక్ కుబ్య రాజా దేవ్య,శితారం,రాజు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కోలన్ శంకర్ రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి కరీంనగర్ లో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకం గా కలిసి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగినది(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



## ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో గెలుపే లక్ష్యం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో... మంగళవారం భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ప్రబారి, ప్రముఖులు మండల పదాధికారులు ఆ పై స్థాయి నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వచ్చేనెల జరగబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల కోసం అందరు సమాయత్తం కావాలని, దానికోసం దసరా పండుగ మరుసటి రోజు అనగా అక్టోబర్ 3వ తారీఖు నాడు ప్రతి గ్రామంలో పార్టీ సమావేశాలు ఏర్పాటుచేసి అట్టి సమావేశాలలో ఓటర్ లిస్టు ముందు పెట్టుకొని వార్డు మెంబర్ నుండి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల వరకు ఆశావాహుల జాబితాను మండల పార్టీకి అందజేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల నిర్దేశించి,వచ్చిన రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులు ఎవరు పోటీ చేసినా కూడా కార్యకర్తలందరూ తామే అభ్యర్థులుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, భాస్కరనరసింహ, వంగరి రఘు , బండమీది కిరణ్, చిలువేరు వెంకటేశం, నందగిరి జగత్ కుమార్,గొల్లూరి యాదగిరి సాగర్,కుకుడాల మహేందర్ రెడ్డి, ఆత్కూరి రాములు, భూసా శ్రీను, కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, వెలిజాల శీను, సురివి వెంకటేష్ గౌడ్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ,ఉష్కాగుల గిరిబాబు గౌడ్ , కోడూరు బీరప్ప, ఏనుగు బుచ్చిరెడ్డి, ఉడుగు నాగరాజుగౌడ్, బద్దం యాదయ్య గౌడ్,గుండె మల్లేష్ యాదవ్,ఉడుగు నాగరాజు గౌడ్, శక్తి కేంద్ర ప్రబారీలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉ త్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శంకరానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, సెప్టెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** ప్రజల ప్రక్షాన నిలబడి నిరంతరం ఉద్యమిస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిలుగా, జడ్పిటిసిగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరి సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా, మండలలా సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. మండలంలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తిచేసి అన్ని గ్రామాలకు కాలువల ద్వారా నీళ్లు అందించాలని, నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, ట్రిబుల్ ఆర్ నిర్వాసితులను ఆదుకోవాలని, గ్రామాలలో లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, వివిధ గ్రామాల్లో హైలేవల్ బ్రిడ్జిలను కాలువలపై నిర్మాణం చేయాలని నిరంతరం పోరాడుతుంది సిపిఎం అన్నారు. రైతాంగము, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, సంఘటిత ఆసంగటిత కార్మికుల సమస్యల పైన కూడా అనేక పోరాటాలు నిర్వహించినామని అన్నారు. గ్రామాలలో ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ ఇవ్వాలని గ్రామ గ్రామాన పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అన్ని




విధాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. మండలంలోని అనాజిపురం, హన్మాపురం, చీమలకొండూరు, పెంచికల్ హాడ్, బస్వాపురం, వడపర్తి, ముత్తిరెడ్డిగూడెం, ముస్త్యాలపల్లి, నమాత్ పల్లి, నందనం సర్పంచులుగా, అనాజిపురం, బస్వాపురం, హన్మాపురం, ముత్తిరెడ్డిగూడెం, వీరవెల్లి, నందనం గ్రామాలకు సంబంధించిన ఎంపిటిసిలుగా, భువనగిరి మండల జెడ్పిటిసిగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్రంగా పోటీ చేస్తున్నామని అందుకు ఆయా గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించి గ్రామాల అభివృద్ధికి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీ నరసయ్య, మధ్యపురం బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో విశేష పూజలు, అన్నదానం.

**చిలుకూరు, సెప్టెంబర్ 30 ( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో చిలుకూరు కాల్వొడ్డు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో మంగళవారం, సెప్టెంబర్ నెల చివరి రోజు, 30 వ తేదీ, ఆశ్వీయుజ మాసం రెండవ మంగళవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదానం చేయించిన దాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ అలసకాని మాధవరావు రాజ్యలక్ష్మి, దంపతులు, వారి కుటుంబ సభ్యులు,గుత్తా సాయిప్రసాద్ రంజిత, దంపతులు, భోజట్ల వినయ్ సరిత దంపతులు, మరియు రెడ్లకుంట గ్రామ వాస్తవ్యులు శ్రీ కునుగుంట్ల రవి శ్రీదేవీ దంపతులు , వారి కుటుంబ సభ్యులు, అలవికాని సత్యవరప్రసాద్ అనురాధ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.అన్నదాతలు ప్రత్యేకంగా స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. తదుపరి ఆలయం ప్రాంగణంలో అన్నదాతలు చే 41 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లా వాస్తవ్యులు శ్రీ సుందరకాండ శ్రీనివాస్ దంపతులు చే శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము , భక్తి గీతాలు, భజన, వారి ఆధ్వర్యంలోసంగీత బృందం, కోలాట భజన మహిళలు చేత చక్కటి సంగీతం తో హనుమాన్ చాలీసా చదవడం జరిగింది. తదుపరి స్వామి వారి విగ్రహం తో ఆటపాటలతో భక్తులు ను అలరించారు. ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 1 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 600 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం



ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాతలు కు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, మాదారపు, లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల, దొడ్డా వెంకటి, లక్ష్మి, రోజా భవానీ, లక్ష్మీ ,లావణ్య మంగమ్మ పద్మ, మరియు గ్రామం పెద్దలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కంటి అద్దాలు పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరం ఉన్నవారికి శంకరం హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్ చేయించి కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కండ్లజోడును మంగళవారం 300 మంది కి కంటి అద్దాలను స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మానవసేవయే- మాధవసేవాంటూ పేదలు బడుగు బలహీన వర్గాల కు అండగా నేనున్నానంటూ ప్రతి విషయము లో దాతృత్వాన్ని చాటుకుంటున్న గొప్ప వ్యక్తి శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వీరి సహకారంతో సేవా కార్యక్రమాలు పేదలకు అందించటం గొప్ప విషయమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చెప్పారు. మునుముందు స్వచ్ఛందంగా తన సొంత డబ్బులతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచుటము ధ్యేయంగా నిర్ణయించ కున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు



చిలువేరు కృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిలుకూరి శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగొని యాదయ్య, బొమ్మరబోయిన రాధా రవికుమార్, మహేశ్వరం విఘ్నేశ్వర్, రాసమల్ల గాలయ్య, బల్గూరి శివ, అంతటి స్వామి గౌడ్, సింగం కృష్ణ, రేవనపల్లి గోపాల్, ఉప్పల రాజయ్య, రాసమల్ల వెంకటయ్య, రాసమల్ల సత్తయ్య, ఈసం శివకుమార్, జక్క నాగభూషణం, గునిగంటి రాజు గౌడ్,ఎర్రోళ్ల ముత్తయ్య, దూసరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వ్యాపారి డ్రైవర్ పై దాడి.. ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్.మిర్రర్ సెప్టెంబర్ 30 న్యూస్ :** పెద్దపల్లి శాంతినగర్‌కు చెందిన సాని కొమ్ము రాంరెడ్డి, తన మట్టి వ్యాపారానికి ముగ్గురు డ్రైవర్లను నియమించి లారీల ద్వారా మట్టి రవాణా చేస్తున్నాడు. అయితే మంగళవారం నాడు, పెద్దపల్లి మండలంలోని తురకల మద్దికుంట వద్ద లారీలు నడుపుతున్న సమయంలో అనుకోని ఘటన చోటుచేసుకుంది. లారీ డ్రైవర్ల వివరాల ప్రకారం, బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు తమపై మరియు వాహనాలపై దాడికి పాల్పడ్డారు. దాడికి పాల్పడిన వారిని తురకల మద్దికుంట గ్రామానికి చెందిన దాడి స్వామి మరియు ముత్యాల నరేష్‌గా గుర్తించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన సానికొమ్ము రాంరెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ గ్రామంలో శ్రీ రామాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కమిటీ వారి ఆహ్వానం మేరకు దుర్గామాత పూజలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం సాయి నగర్, అన్నపూర్ణ కాలనీలలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, సూర్యగంటి విజయ్, బొల్లపల్లి కుమార్, సిరిగని సాయి, నయనా చారి, గిరి ముదిరాజ్ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## దుర్గాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించి 20,116/- రూపాయల చందా అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి 20,116/- రూపాయలు చందా అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాస మల్ల యాదయ్య,చిలువేరు నరసింహ, మైలారం రాములు, మినుగు గోపాలు,చిలుకూరి శ్రీనివాస్, అన్నం మల్లేష్,అరవింద్ రెడ్డి, సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

## పంటల సాగులో మెలుకువలు పాటించాలి..!

జిల్లా వ్యవసాయ అధికారి ఉష..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** రైతులు తాము సాగు చేసే పంటలలో మెలకువలను పాటించి అధిక దిగుబడిని పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉష అన్నారు. మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏఈఓ లు గ్రామాల్లోని రైతుల వద్దకు వెళ్లి పంట నమోదు పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శిరీష,ఏఈఓ నిఖిల్,రైతులు సాటు యాదగిరి,సాటు నర్సింహ,సాటు చంద్ర శేఖర్ లు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని గాయత్రీ నగర్ లైబ్రరీ బిల్డింగ్ దగ్గర ఫెడరేషన్ ఆఫ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్స్ జనరల్ సెక్రెటరీ వంటేరు నర్సింహ్మ రెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సుప్రీమ్ కోర్ట్ అడ్వాకెట్ విజయలక్ష్మి విచ్చేసి మహిళలకు మరియు కాలనీ వాసులకు సద్దులు బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు నాయకులు పాల్గొని మహిళలకు పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ వంటేరు నర్సింహ్మరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ట్రెజరర్ ప్రేమ్ చంద్రా రెడ్డి, సభ్యులు నాగేశ్వర్ రావు, శ్రవణ్ , పద్మాచారి, వెంకటయ్య, శాంతమూర్తి, సుధాకర్ రెడ్డి, బాలస్వామి, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఫెడరేషన్ మహిళా విభాగం సభ్యులు మాలతి, సునీత, జయశ్రీ, చందన, తదితరులు పాల్గొనడం జరిగింది. దసరా పండుగ నాడు నిర్వహించే జమ్మిపూజ మరియు రావణ దహన కార్యక్రమంను కూడా విజయవంతం చేయవలెనని అధ్యక్ష, కార్యదర్శులు మహిళలకు, కాలనీ వాసులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.





## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : చలమల్ల కృష్ణారెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** దుర్గాదేవి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా వుండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు..మండల పరిధిలోని గంగోరిగూడెం గ్రామంలో 8వ వార్షికోత్సవ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..బోనాల ఉత్సవాల్లో పాల్గొని మహిళలలతో కలిసి స్టెప్పులు వేసి ఉత్సాహ పరిచారు.. కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు..నాయకులు సురిగి నరసింహ గౌడ్,,కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు చండూరులో జంగిరెడ్డి భక్తి గీతాలాపన

- భావనాబుషి యూత్ అధ్యక్షుడు గంజి వెంకటేశం



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు పట్టణంలోని పద్మావతి కాలనీలో భావనాబుషి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం జంగిరెడ్డి భజన బృందంచే భక్తి గీతాల ఆలాపన కార్యక్రమం ఉందని యూత్ అధ్యక్షుడు గంజి వెంకటేశం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా అన్నదాన కార్యక్రమం ఉంటుందని అనంతరం జంగిరెడ్డి భక్తి గీతాలాపన ప్రారంభమవుతుంది అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

# శ్రీ మహాదుర్గ దేవి గా అమ్మవారి అలంకారణ

**శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ యాదవ్**



**అమనగల్లు క్రైమ్ మిర్రర్ :** పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాదుర్గ దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ ఆధ్వర్యంలో గాజుల హేమలత సత్యరాములు దంపతులు పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం పద్మశాలి సంఘం నాయకులతో సభ్యులతో కలిసి పద్మశాలి సంఘం.అధ్యక్షుడు.ఎంగలి బాలకిష్టయ్య %వాఅ% వెంకటేష్ యాదవ్ ని సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘంకార్యదర్శి అవ్వారి శివలింగం కోశాధికారి సత్యరాములు,యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి ప్రధాన కార్యదర్శి చెరుకు రవి కార్యదర్శి గుద్దేటి మహేష్ నమహిళ సంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీను యాదగిరి, మసున గిరి మురళీధర్ ప్రసాద్ శ్రీధర్ ప్రవీణ్,గుర్రం భద్రయ్య చిలివేరి వాసు ఏలే నిరంజన్ శ్రీను శివకుమార్ రాఘవేందర్ అవ్వారి శ్రీశైలం,అప్పం తిరుపతయ్య,మసున శ్రీనివాసులు పున్న శ్రీను సురేష్,బావాండ్ల భాస్కర్ శంకరయ్య,బావాండ్ల శంకర్ రాఘవేందర్ చంద్రమౌళి శివ,బీమనపల్లి రమేష్ జల్దచంద్రమౌళి రామస్వామి భక్తులు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



## క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం"

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎల్.చరణ్ నాయక్ మాట్లాడుతూ క్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం, 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం అని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 90 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమాంజలి,దీపిక ఆనంద్ గౌడ్, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, కళావతి, జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం... మరెక్కడా లభించదు

- గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు-అరుణ దంపతులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 22వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు.మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి ప్రీతి, కోడి శృతి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.




## నిత్య అన్నదానం కోసం ఆలయాలకు రూ. 15,3000 వేలు విరాళం అందజేత

- తన మానవత్వాన్ని చాటుకున్న పుప్పాల అజయ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ నగరం పాతబస్తీ చత్రినాక ప్రాంతానికి చెందిన పుప్పాల అజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమలోని అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయం, మహానంది క్షేత్రాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు ఆలయాలకు వారి కుటుంబ సభ్యులతో కలిసి భక్తుల కోసం శాశ్వత నిత్య అన్నదానం చేయాలని దృఢ సంకల్పంతో చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం నిత్య అన్నదానం నిర్వహించాలని అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ. 51,000, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయానికి రూ. 51,000, మహానంది శివాలయానికి రూ. 51,000 వేల రూపాయలు అన్నదానం నిమిత్తం ఆలయ నిర్వాహకులకు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్‌కుమార్ తన కుమారుడు పుప్పాల మణిరాగ్ జన్మదినోత్సవం సందర్భంగా



అందజేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల అశ్విన్ కుమార్, పుప్పాల ఆదర్శ్ కుమార్, పుప్పాల శ్రీరాగ్, బంటి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగకి ప్రాధాన్యత ఇవ్వాలి.. వ్యక్తులకు కాదు

- గాంధేయవాదం ముసుగులో బ్రాందేయవాదం
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి: ఈ సంవత్సరం దసరా పండుగ గాంధీ జయంతి అక్టోబర్ రెండవ రోజున వస్తుందని దానికి తెలంగాణలోని మద్యం దుకాణాలు మటన్ దుకాణాలు మాంసాహార దుకాణాలు బంద్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కడమేనని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పండగ అంటేనే ఉన్నోళ్ళు లేనోళ్లు కలిమి లేమి కలిసి కుటుంబ సభ్యులతో మంచి చెడులు పంచుకొని భోజనాలు చేసి వారి వారి బంధువులను పిలుచుకొని ఆప్యాయంగా ఆత్మీయంగా గడపడమే పండగ అని అలాంటి సందర్భాన్ని గాంధీ జయంతి తో ముడిపెట్టి రాష్ట్ర ప్రజల ఆహారపు అలవాట్లపై ఆంక్షలు విధించడం సరికాదని అన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యగ్రహణం చంద్రగ్రహణం ఏకాదశి వేళల్లో వేద పండితులు సూచించిన సూచనలు ఏ మాత్రం ఖాతరు చేయకుండా నాస్తికత్వం పేరు మీద కొందరు నాస్తికులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఇష్టం వచ్చినట్లు నడిరోడ్డుమీద మాంసాహారపు వంటకాలు చేసి అందులో హిందువులు దైవంగా పూజించే గోమాత మాంసాన్ని వడ్డించి హిందూ ధర్మానికి సనాతన ఆచారానికి వ్యతిరేకంగా మాట్లాడినప్పుడు ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. గాంధీజీ అంటే తమకు కూడా ప్రేమ గౌరవం ఉందని కానీ గాంధీ గారి కంటే పండగలు వేల లక్షల సంవత్సరాల నుండి వస్తున్నాయనేది ప్రభుత్వం కూడా గుర్తించాలని అన్నారు. గాంధీ జయంతి రోజు కాబట్టి ఉదయం పూట గాంధీ గారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎవరి పనులు వారు చేసుకునేలా ప్రభుత్వం నిబంధనలు సడలిస్తే బాగుంటుందని సూచించారు.పండుగను పండుగలానే చూడాలని వ్యక్తిగత జీవితాలతో ముడిపెట్టకూడదని అన్నారు. గాంధేయ వాదులం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల ముందే బ్రాందీ షాపులకు టెండర్లు పిలవడం ఆశ్చర్యంగా ఉందని నిజంగా గాంధీ గారి పట్ల ప్రేమ ఉంటే తెలంగాణలో మద్య నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.



## విజయదశమి కాషాయ జెండాల తోరణాల అలంకరణ నిర్వహిస్తున్న ఆమనగల్ ఉత్సవ కమిటీ సభ్యులు.

అమనగల్లు. క్రైమ్ మిర్రర్ : విజయదశమి సందర్భంగా ఆమనగల్ పట్టణంలో ధ్వజ కాషాయం జెండాలతో అలంకరణ ప్రారంభించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కార్యక్రమంలో నిర్వాహన కమిటీ సభ్యులు కండే ప్రసాద్ అప్పంశ్రీను గుర్రం కేశవులు దుర్గయ్య గోరటి నరసింహ వస్పుల సాయిలు శ్రీకాంత్ సింగ్ మల్లయ్య చెన్నకేశవులు మానయ్య చుక్కనిరంజన్ కండెభాస్కర్ గోల్డ్ రాము రవిరాథోడ్ ఎర్రోళ్ల మహేష్ పద్మ ప్రశాంత్ శ్రీనునాయక్ వస్పులరవి చెక్కలసాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది



## దుర్గామాత అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) : దుర్గాదేవి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన చండీ హోమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈఓ సత్యనారాయణ, పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజారులో హిందూ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన దుర్గ మాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి మహా గౌరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ దుర్గ మాత ఆశీస్సులు అందరిపై గ్రామముపై ఉండాలని అమ్మవారు గ్రామంలోని ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని వారు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో కుల్కచర్ల గ్రామ మాజీ వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకటేష్ కుటుంబ సభ్యులు హిందూ




## తెలంగాణ ప్రజాసేవ సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫతేనగర్ లోసద్దుల బతుకమ్మ సంబరాలు

- ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ సభ్యులు సూరజ్ తివారి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో అనేక మంది మహిమగల అతి ప్రాచీనమైన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ పర్యవేక్షణలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ మెంబర్ సూరజ్ తివారి, బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ పాల్గొన్నారు. ఈ మేరకు ఫతేనగర్ మహిళలు ఆడపడుచులు భారీ సంఖ్యలో శ్రీ శ్రీ పోచమ్మ గుడి వద్దకు చేరుకుని చిత్తుచిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ మా తల్లి బతుకమ్మ అంటూ ఆడి పాడిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని మహిళలు, ఆడపడుచులు తీరొక్క పువ్వులతో అద్భుతంగా బతుకమ్మలను ఇంటింటా తయారు చేసి డప్పు చప్పులతో బతుకమ్మలను ఎత్తుకొని పోచమ్మ తల్లి గుడి ప్రాంగణానికి తరలివచ్చారు. పాడుతూ మహిళలు ఆడపడుచులు బతుకమ్మ పాటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్, రాజు ముదిరాజ్, కుమార్, కంచి రాజు, నగేష్, మల్లేష్, శ్రీనివాస్, చిట్టిబాబు, రాజు పటేల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన ప్రభాకర్ గౌడ్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధి ఆంజనేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాతను మంగళవారం బాలాజీ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సిహెచ్. ప్రభాకర్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, రవి సింగ్, ఎల్లేష్ , వెంకటేష్, రమేష్, గోపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాంమ్మోహన్

క్రైం మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు వారిని ఆశీర్వచనం అందించారు.అమ్మవారి ఆశీస్సులు పరిగి ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత ముదిరాజ్, ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు నిరంజన్ రాములు, చంద్రయ్య ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ నేత నర్సింహా మృతికి ప్రమాద భీమా రూ.2 లక్షల చెక్కు అందజేత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసాల నర్సింహా యాక్సిడెంట్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మృతుని కుటుంబానికి చెందిన మీసాల నర్సింహా కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ రూ. 2 లక్షల చెక్కును మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా నరసింహ కుమార్తె ఎం. సుజాతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, సెక్రెటరి హరినాథ్ పాల్గొన్నారు.

## బాలానగర్ 'ఫ్రెండ్లీ పోలీసింగ్' లో మరో అడుగు

- వృద్ధురాలి ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేసిన బాలానగర్ సీఐ నరసింహారాజు


**బాలానగర్, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో బాలానగర్ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ లో మరో ముందడుగు వేశారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగుల కోసం సరికొత్త సౌలభ్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ పోలీసులంటే ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి, వారి ప్రతికూల భావనను మార్చడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై వృద్ధులు, దివ్యాంగులు ఎఫ్ఐఆర్ కాపీల కోసం స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోలీసులే వారి ఇంటికి వెళ్లి అందజేస్తారని వెల్లడించారు. సున్నితమైన కేసుల్లో సివిల్ డ్రెస్సుల్లో వచ్చి ఎఫ్ఐఆర్ ఇస్తారని, అలాగే ప్రతి ఫిర్యాదు దారునికి వాట్సాప్ ద్వారా కూడా ఎఫ్ఐఆర్ పంపుతున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా 65 ఏళ్ల వృద్ధురాలు సరికొండ భ్రమరాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు మంగళవారం ఆమె ఇంటికి వెళ్లి స్వయంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు వృద్ధురాలికి ఎఫ్ఐఆర్ కాపీని అందజేసి, అందులోని వివరాలను ఆమెకు చదివి వినిపించారు. ఈ వినూత్న కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుల్ నవనీత, కానిస్టేబుల్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత అమ్మవారిని భక్తితో సేవిస్తే కష్టాలు తొలగిపోతాయి

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్, ఆంజనేయ నగర్ కాలనీ లో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు రవిసింగును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు మన తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు



ప్రభాకర్ గౌడ్, దుర్గ మాత కమిటీ సభ్యులు కాలనీవాసులు, పాండు, ప్రభాకర్, గోపాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన వ్యక్తి ఘన సన్మానం....!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేష్ వ్యవసాయ శాస్త్రంలో పీఎచ్ డీ చేసి డాక్టరేట్ పొందారని. అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గోవిందుల జలపతి, లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోవిందుల జలపతి మాట్లాడుతూ. ఉన్నత విద్యతోనే సమాజంలో గౌరవం పొందవచ్చునాని అన్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మిచిన మహేష్ ను గ్రామంలో యువత ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత విద్య వైపు అడుగులు వేచి రాణించాలని సూచించారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి అగ్రికల్చర్ లో డాక్టరేట్ పొందడం గర్వకారణంగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి, పాదం వెంకటేశ్, ముదిరాజ్ లయన్ యూత్ అధ్యక్షులు పిట్టల హరీష్, మడిగెల మల్లేష్, గట్టు అరుణ్, మానాల మహేందర్, బ్లజపెల్లి భీమయ్యా, ఆముదాల మదుకర్, చింతపండు తిరుపతి, చింత పండు రాజు, గుడ్ల విజయ భాస్కర్, ఎనగందుల ప్రశాంత్, పంచాయితీ కార్యదర్శి జీవన్, మ్యాడవరం ప్రశాంత్, విజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు

- ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న మహిళలు,యువత,చిన్నారులు

**వాజేడు, సెప్టెంబర్ 30, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ప్రపంచమంతా దేవుళ్లను పూలతో పూజిస్తారు. కానీ పూలను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ఆడబిడ్డలది. తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతిరూపంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో మండలంలోని అన్ని గ్రామాలలోని వాడవాడలో సోమ, మంగళవారాలలో ఘనంగా జరుపుకున్నారు. పూలను దేవతలుగా కొలిచే బతుకమ్మ పండగ వేడుకలు సెప్టెంబర్ 21 మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రతిరోజుకు ఒక ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మ తల్లికి సమర్పించి బతుకమ్మ పాటలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో ఆడిపాడి 9వ రోజు సద్దుల బతుకమ్మను మిగతా రోజుల కన్నా భిన్నంగా తంగేడు పూలతో పాటు తీరొక్క(వివిధ రంగుల)పూలతో గుడి గోపురంల అందంగా పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చి మహిళలు సాంప్రదాయ నూతన వస్త్రధారణలతో అందంగా ముస్తాబై బతుకమ్మలను ఎత్తుకొని మేళ్ల



తాళ్లాలతో ఊరేగింపుగా బతుకమ్మ గద్దె వద్దకు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ... జాతర వాతావరణంతో చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సవంగా బతుకమ్మల చుట్టూ చప్పట్లతో, డీజే స్టెప్పులతో ఆడిపాడి ఏడాదికోసారి చందమామ... నువ్వోచ్చి పోవమ్మ చందమామ అంటూ...బతుకమ్మలను గోదావరి నది నీటిలో వదలడంతో ఉత్సవాలు ముగుస్తాయి. అనంతరం అక్టోబర్ 2న విజయదశమి నాడు హిందువులందరూ దసరా పండుగను జరుపుకుంటారు. ఈ కార్యక్రమాలలో మహిళలు, గ్రామ పెద్దలు, స్థానికులు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.